18 ఏండ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రామారెడ్డిలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రామారెడ్డి, నవంబర్ 9 : 18 ఏండ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 79, 81పోలింగ్ బూత్‌లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు అవకాశం కల్పించిందని అన్నారు. బూత్‌స్థాయి అధికారులు వారి పరిధిలో అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఆరో వార్డులో చేపట్టిన సర్వేను పరిశీలించి సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో రంగనాథరావు, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఎంఈవో ఆనంద్‌రావు, ఏపీవో ధర్మారెడ్డి, ఆర్ఐ రవికాంత్, సెక్రెటరీ క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఏ హోదాతో రేషన్ షాపు ప్రారంభించారు

మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మాచారెడ్డి, నవంబర్ 9 : పాల్వంచ మండలంలోని పోతారం గ్రామంలో శుక్రవారం రేషన్ షాపును కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఏ హోదాతో ప్రారంభించారని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. పాల్వంచలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాల్‌రాజు మాట్లాడారు. రేషన్ షాపు ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటని, పక్కనే తహసీల్దార్ జయంత్‌రెడ్డి ఉన్నా.. ఆయనతో కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తితో ఎలా ప్రారంభిస్తారని అన్నారు. ప్రోటోకాల్ పాటించకపోతే బీజేపీ నాయకులం చూస్తూ ఊరుకోబోమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పోసు అనిల్, పార్టీ జిల్లా కార్యదర్శి నర్సింహాచారి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌చారి, చెరుకూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

సదాశివనగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 9 : జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ప్రారంభమైంది. సదాశివనగర్ మండలంలో చేపట్టిన సర్వేను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు పలు సూచనలు చేశారు. ప్రజలందరూ సర్వేకు సహకరించాలని సూచించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ చందర్ నాయక్, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎంపీవో సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు సర్వే నిర్వహించారు. మండల కేంద్రంలో సర్వేను ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో సర్వే అధికారులు శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంతోపాటు మండలాల్లో సర్వే శనివారం ఉదయం ప్రారంభం కావాల్సి ఉండగా పత్రాలు ఆలస్యంగా రావడంతో మధ్యాహ్నం ప్రారంభమైంది. సర్వే పత్రాలు రావడంతోనే ఎంపీడీవో ప్రకాశ్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ వారివారి కార్యాలయాల్లో ఎన్యుమరేటర్లకు అందజేశారు. సర్వే తీరును మండలంలోని సద్దల్‌పూర్, దావల్‌మల్కపల్లి గ్రామాల్లో ఆర్డీవో పరిశీలించారు. గాంధారి మండలంలోని గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో నిర్వహించిన సర్వేను ఎంపీడీవో రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ భక్తీయారుద్దీన్ తదితరులు ఉన్నారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్వే సామగ్రిని ఎన్యుమరేటర్లకు ఎంపీడీవో ప్రభాకర్ అందజేశారు. సర్వేను పరిశీలించారు. జూనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు. లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో సర్వే పత్రాలు అందకపోవడంతో ఆలస్యంగా ప్రారంభమైంది. మండలంలోని ముస్తాపూర్, రాంపల్లి, రాంపల్లి స్కూల్ తండా, లింగంపేట గ్రామాల్లో సర్వే ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. బాన్సువాడ మండలంలోని బోర్లం, ఇబ్రహీంపేట్, తిర్మలాపూర్, దేశాయిపేట్, హన్మాజీపేట్, తాడ్కోల్ తదితర గ్రామాల్లో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు శనివారం ఇంటింటికీ తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యుమరేటర్లకు ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి సూచించారు. బాన్సువాడలోని ఒకటో వార్డు సరస్వతీ నగర్‌లో స్టిక్కరింగ్ ప్రక్రియ కొనసాగింది. కార్యక్రమంలో అధికారి బాలరాజు, ఆర్పీలు అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు. రాజంపేటలో తహసీల్దార్ సర్వేను పరిశీలించారు. సర్వే చేపట్టిన తీరును ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో నిర్వహించిన సర్వేలో ఎంపీడీవో నాగవర్దన్ పాల్గొని సర్వే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎల్లయ్య, ఏపీఎం మోయిజ్, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

శెట్పల్లిసంగారెడ్డిలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న సీఈవో శ్రీనివాస్

లింగంపేట, నవంబర్ 9: మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోళ్లు సాగుతున్నట్లు సహకార సంఘం సీఈవో శ్రీనివాస్ తెలిపారు. పోల్కంపేట, మాలపాటి, లొంకల్‌పల్లి, శెట్పల్లిసంగారెడ్డి గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో 12వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

లింగంపేట(తాడ్వాయి), నవంబర్ 9: తాడ్వాయిలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో నర్సింహులు, డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

11 నుంచి జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

బాన్సువాడ రూరల్, నవంబర్ 9 : బాన్సువాడ మండలం బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మైదానంలో ఈ నెల 11 నుంచి 14 వరకు జోనల్‌స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రమాదేవి శనివారం తెలిపారు. జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో కామారెడ్డి, సిద్దిపేట్ జిల్లాలకు చెందిన బాలికల గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. అండర్-14, 17, 19 విభాగాల్లోని బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. క్రీడా పోటీలు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వివరించారు.

హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన రీసెర్చ్ ఫర్ రేడియంట్ భారత్ పరిశోధన సదస్సులో భిక్కనూరు సౌత్ క్యాంపస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
– భిక్కనూరు, నవంబర్ 9

చెరువుల్లో చేపపిల్లల విడుదల

బీర్కూర్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ

నస్రుల్లాబాద్, నవంబర్ 9 : బీర్కూర్ మండల కేంద్రంలోని నాలుగు చెరువుల్లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ శనివారం చేప పిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో డోలిసింగ్, జిల్లా డైరెక్టర్ సాయిలు, దామరంచ విండో చైర్మన్ కమలాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగారాం, నాయకులు హైమద్, రాములు, వెంకటేశ్, గంగారాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండోలకు తేమ, జాలి మిషన్లు పంపిణీ

భిక్కనూరు, నవంబర్ 9 : భిక్కనూరు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మండలంలోని సింగిల్ విండోలకు ధాన్యం తేమ శాతాన్ని గుర్తించే మిషన్లు, జాలి మిషన్లు, తాటి పత్రిలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మండల నాయకులు సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఆయా గ్రామాల విండో చైర్మన్లు పాల్గొన్నారు.

సాగుతున్న కాంటాలు.. బోనస్‌పైనే గంపెడాశలు

బాన్సువాడ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాంటాలు

బాన్సువాడ, నవంబర్ 9 : బాన్సువాడ డివిజన్ కేంద్రంతోపాటు మండలంలోని బాన్సువాడ, బోర్లం, దేశాయిపేట్, బుడ్మి సొసైటీల పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కొనసాగుతున్నాయి. సమయానికి కాంటాలు ప్రారంభం కాకపోవడంతో సుమారు 60 శాతం మేర పచ్చిధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించినట్లు రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఎండిన సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తుందని చెప్పడంతో రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. గతంలో ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ.. రూ.2 లక్షలపైన రుణం ఉన్న రైతులకు మాఫీ చేయక కొర్రీలు పెట్టిందని, ఇప్పుడు సన్నరకం ధాన్యానికి బోనస్ అని చెప్పిందని, ధాన్యం డబ్బులతోపాటు క్వింటాలుకు రూ.500 కాడికి బోనస్ వేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పద్య కవికి సన్మానం

పద్య కవిని సన్మానిస్తున్న నిర్వాహకులు

లింగంపేట, నవంబర్ 9: మండలంలోని కోర్పోల్ గ్రామానికి చెందిన గాండ్ల నర్సింహులును శనివారం సాయంత్రం సాంస్కృతి అకాడమీ, తెలుగు టీవీ రచయితల సంఘం వారు సన్మానించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింహులును అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా నర్సింహులు ' అత్యాశ మనిషిని నాశనం చేస్తుంది' అనే అంశంపై పద్యాన్ని రచించి శ్రవనం చేసినట్లు ఆయన తెలిపారు.
కార్యక్రమంలో నిర్వాహకులు ప్రేమ్‌రాజ్, సురేశ్ కుమార్, నరేందర్‌రెడ్డి, చిత్తరంజన్‌దాస్, వెంకటస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో గోపాష్టమి గోపూజ

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 9: గోపాష్టమి సందర్భంగా ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వరాయంలో శనివారం గోపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి సంగప్ప మాట్లాడుతూ.. గోపాష్టమినాడు గోపూజ చేయడం చాలా మంచిదని, గోపూజ చేయడమంటే సర్వదేవతా పూజ చేసినంత పుణ్యం వస్తుందన్నారు. పురాణాల ప్రకారం బలరామకృష్ణులను గోవులను మేపడానికి అడవికి పంపిన దినంగా లెక్కిస్తారు. దీపావళి తరువాత వచ్చే కార్తీక మాసం శుక్లపక్ష అష్టమిని గోపాష్టమిగా జరుపుకుంటారు. గోపూజ చాలా గొప్పదన్నారు. గోపాష్టమి విశేషతను ఆయన భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా నీలకంఠేశ్వరాలయంలో ఆవుకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రదక్షిణలు చేసి, నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఆలయపూజారులు నీలకంఠం అప్ప, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆది మూలం సతీశ్ కుమార్, నవీన్‌చారి, మంచిర్యాల విద్యాసాగర్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయంలో గోపుకు పూజలు చేస్తున్న భక్తులు

బీసీ వసతి గృహ సందర్శన

రామారెడ్డి, నవంబర్ 9 : సదాశివనగర్ మండల కేంద్రంలో గల బాలుర బీసీ వసతి గృహాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ చందర్‌నాయక్ శనివారం సందర్శించాడు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశాడు. హాస్టల్ వార్డెన్ నరేశ్‌కు విద్యార్థుల భోజన మెనూ, హాజరు పట్టికను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎంపీవో సురేందర్‌రెడ్డి, ఎంఈవో యోసెఫ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

PLOT FOR SALE
★డిచ్‌పల్లి నుండి ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76=202 Sq.yds. ప్లాట్ల ధర 20,000/- గజం మరియు 34x27=102 Sq.yds. ప్లాట్ల ధర 15,000/- గజం అమ్మకానికి కలవు.
Ph: 9396411685 / 9493984827.
NT-336743

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇరిగేషన్ కార్యాలయం.. పిచ్చిమొక్కల మయం

కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డి

గడ్డి ఏపుగా పెరిగి అడవిని తలపిస్తున్న నీటిపారుదల శాఖ కార్యాలయం

నాగిరెడ్డిపేట, నవంబర్ 9: మండల కేంద్రంలోని నీటిపారుదలశాఖ కార్యాలయం చుట్టూ గడ్డిపెరిగి బూత్ బంగ్లాను తలపిస్తోంది. చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవిగా మారింది. ప్రాజెక్టు నిర్మించిన సమయంలో.. నిజాం ఇంజినీర్ ఇక్కడ గోల్‌బంగ్లాను నిర్మించి ఇక్కడి నుంచి ప్రాజెక్టు, కాలువల నిర్మాణం చేపట్టారు. కాలక్రమేణా గోల్‌బంగ్లా శిథిలావస్థకు చేరుకోవడంతో..బంగ్లా పైభాగం తొలగించి స్లాబ్‌లు వేసి 2019లో భవనాన్ని పునర్ నిర్మించారు. అప్పట్లో ఏఈగా పని చేసిన కేశవరెడ్డి చుట్టూ పండ్లు, పూల మొక్కలు, గార్డెన్‌ను ఏర్పాటు చేసి కార్యాలయ పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చారు. 2021లో ఆయన బదిలీ అయ్యారు. దీంతో కార్యాలయానికి వచ్చే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్యాలయానికి పక్కనే మండల అభివృద్ధి కార్యాలయం, తహసీల్ కార్యాలయాలు ఉన్నా నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కనీసం కార్యాలయం చుట్టుపక్కల గడ్డిని తొలగించకపోవడంతో.. పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగి విషసర్పాలకు నెలవుగా మారింది. ఇకనైనా అధికారులు స్పందించి కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి, పూర్వవైభవం తీసుకురావాలని ప్రజల కోరుతున్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

దేమేకలాన్ గ్రామంలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

చద్మల్ తండాలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న గాంధారి తహసీల్దార్ సతీశ్‌రెడ్డి

లింగంపేట(తాడ్వాయి), నవంబర్ 9: నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు. తాడ్వాయి మండలంలోని దేమే, కన్‌కల్ గ్రామాల్లో శనివారం ఆదనపు కలెక్టర్ పర్యటించారు. ఎస్ఎస్ఆర్ 2024-25లో భాగంగా శని, ఆదివారాలు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల ప్రత్యేక క్యాంపులో భాగంగా నూతన ఓటరు నమోదు, పోలింగ్ బూత్ మార్పిడి, ఓటరు పేరు తొలగింపు, తప్పుల సవరణ కోసం దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ రహీమొద్దీన్, బీఎల్‌వోలు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 9 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. పిట్లం మండలంలోని చిన్న కొడప్‌గల్, బుర్నాపూర్ తదితర గ్రామాల్లో శనివారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటరు నమోదులో మార్పులు, చేర్పులకు రెండు రోజుల పాటు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ, ఆర్ఐ సీతల్, తదితరులు పాల్గొన్నారు.

యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

గాంధారి, నవంబర్ 9: 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని గాంధారి తహసీల్దార్ సతీశ్‌రెడ్డి అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని చద్మల్ తండాలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట నాయబ్ తహీల్దార్ రవి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 9: అనారోగ్యంతో దవాఖానలో చికిత్సపొందుతున్న బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కలిసి ప రామర్శించారు. శనివారం హైదరాబాద్ యశోద దవాఖానలో ఎల్లారెడ్డి పరిధిలోని దేవునిపల్లికి చెందిన నాగం రాధ, ఆమెభర్త నరేందర్‌ను కలిసి పరామర్శించారు. అనంతరం అదే దవాఖానలో చికిత్స పొందుతున్న గాంధారి మండలం చద్మల్ తండాకు చెందిన బస్సి సురేందర్‌సింగ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.

బజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 9: పిట్లం మండల కేంద్రంలో శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ప్రఖండ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నాగరాజ్, ఉపాధ్యక్షుడిగా సాయిబాబా, కార్యదర్శిగా కృష్ణ వంశీ, సహకార్యదర్శిగా విక్రమ్, బజరంగ్‌దళ్ సంయోజక్ రంజిత్, గోరక్షక్ రాకేశ్, బాలోపాసన్ ప్రముఖ్ చరణ్, కరుణాకర్, విద్యార్థి ప్రముఖ్ కృష్ణ ప్రసాద్, వినయ్,సేవ ప్రముఖ్ లక్ష్మణ్, ప్రచార ప్రముఖ్ ప్రవీణ్,సాయి కృష్ణ, సత్సంగ్ ప్రముఖ్ శ్రీధర్,ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా త్రిప్రఖండ సంఘటన మంత్రి వినోద్ కుమార్ మాట్లాడుతూ...హైందవ ధర్మాన్ని హిందూ సంస్కృతి సంప్రదాయాలను,దేవలయాలు,గోమాత,భూ మాతలను కాపాడేందుకే బజరంగ్ దళ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రమాద వశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

రామారెడ్డి, నవంబర్ 9: మండలంలోని బట్టుతండా వ్యవసాయ బావిలో కాలు జారి పడి వ్యక్తి మృతి చెందాడు. రామారెడ్డి ఏఎస్సై లచ్చిరాంనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపేట్ గ్రామానికి చెందిన బొల్లారం ఎల్లయ్య(38) శుక్రవారం వ్యవసాయ బావి వద్దకు స్నానానికి వెళ్లి కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. మృతుడి శవాన్ని శనివారం ఉదయం కనుగొన్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

రామారెడ్డి, నవంబర్ 9 : సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొన్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సదాశివనగర్ ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. మెగ్గం శ్రావణ్ (24) కొద్ది రోజుల నుంచి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. శుక్రవారం సాయత్రం ఇంటినుంచి బయల్దేరి గ్రామ శివారులో ఉన్న చెరువు కట్టపై వేప చెట్టుకు ఉరేసుకున్నాడు. శనివారం ఉదయం స్థానికుల ద్వారా మృతదేహాన్ని కనుగొన్నారు. శ్రావణ్‌కు భార్య ఉంది. తండ్రి మెగ్గం రాజయ్య ఫిర్యాదు వేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అమ్మవారికి ప్రత్యేకపూజలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 9: పట్టణంలోని బగళాముఖిదేవి పీఠంలో అమ్మవారికి ప్రత్యేకపూజలను చేపట్టినట్లు పీఠం నిర్వాహకుడు క్రాంతిపటేల్ తెలిపారు. మాస పూజల్లో భాగంగా అష్టమి మాస జన్మదినోత్సవం పురస్కరించుకొని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అమ్మవారికి క్షీరాభిషేకం, పండ్ల రసాలతో అభిషేకం, పంచామృతాభిషేకం, కొబ్బరినీటితో అభిషేకం, జలాభిషేకం, విశేష అలంకరణ, హరిద్రార్చన, సామూహిక సహస్ర నామ పారాయణం, భక్తులకు అన్నదానం, సమస్యలకు పరిష్కార కార్యక్రమాలు కొనసాగినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహిళలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అఖండ హరినామ సప్తాహం

గాంధారి, నవంబర్ 9: మండలంలోని మాధవపల్లి గ్రామంలో అఖండ హరినామ సప్తాహం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం పండరీపూర్ భక్తుల ఆధ్వర్యంలో భక్తి పాటలను పాడుతూ భక్తతుకారాం గాథలకు ప్రత్యేక పూజలు చేసి హారతులను ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 9 : చిన్న కొడప్‌గల్ సొసైటీ పరిధిలోని కాటేపల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగాగౌడ్, డైరెక్టర్లు పెంటన్న, గంగారెడ్డి, నాయకులు మల్లప్ప పటేల్, రైతులు, తదితరులు ఉన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పెద్దకొడప్‌గల్, నవంబర్ 9 : పిట్లం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యుడు సంతోష్ మాట్లాడుతూ.. శిబిరంల